# భారత్-ఉజ్బెకిస్తాన్ విదేశాంగ శాఖ సంప్రదింపులు

మార్చ్ 23, 2017

భారత్ మరియు ఉజ్బెకిస్తాన్ ల మధ్య 13 వ విడత విదేశాంగ శాఖ సంప్రదింపులు మార్చ్ 23, 2017 న న్యూ ఢిల్లీ లో చోటు చేసుకున్నాయి. భారత పక్షానికి కార్యదర్శి (తూర్పు) శ్రీమతి ప్రీతి శరణ్ నేతృత్వం వహించగా ఉజ్బెక్ పక్షానికి విదేశీ వ్యవహారాల ఉప మంత్రి (పశ్చిమం) Mr. దిల్యోర్ ఖాకీమోవ్ నేతృత్వం వహించారు. సమావేశములో, రెండు పక్షాలు ఉన్నతస్థాయి రాజనైతిక రాకపోకలు, రక్షణ సహకారం, వాణిజ్య మరియు వ్యాపార బంధాలు, అభివృద్ధి సహకారం, కనెక్టివిటీ, సాంస్కృతిక మరియు కాన్సులర్ అంశాలతో సహా భారత్ మరియు ఉజ్బెకిస్తాన్ ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 25 సంవత్సరాలు నిండిన సందర్భాన్ని పాటించే ప్రయత్నాల గూర్చి చర్చించారు. ఇరు పక్షాలు ప్రాంతీయ మరియు అంతర్జాతీయ ప్రాముఖ్యత గలిగిన అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు మరియు అంతర్జాతీయ సంస్థల సంస్కరణ విషయం పై ఇరువురి ఏకాభిప్రాయం మరియు SCO వంటి ప్రాంతీయ కూటములలో సహకారం వంటి విషయాలను గమనించారు.

ఆ రోజు అంత క్రితం, ఉజ్బెక్ ఉప విదేశాంగ మంత్రి, విదేశాంగ రాజ్య మంత్రి Mr ఏం. జె. అక్బర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.

ఫారిన్ ఆఫీస్ సంప్రదింపుల తరువాత, DFM ఖాకీమోవ్ కామర్స్ సెక్రెటరీ తో కూడా సమావేశమయ్యారు.

ముందు చూపు ధోరణితో సాగిన ఈ సమగ్రమైన చర్చలు భారత్-ఉజ్బెక్ భాగస్వామ్యం యొక్క గట్టి పునాదులను ప్రతిబింబించాయి.

న్యూ ఢిల్లీ
మార్చ్ 23, 2017